నాబార్డ్ రాష్ట్ర స్థాయి సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

బాధితురాలికి తక్షణ సహాయం అందించాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 364 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 28 డిసెంబర్ 2024

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

● పార్థివదేహం వద్ద మంత్రులతో కలిసి శ్రద్ధాంజలి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్

వివరాలు 2లో





# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగి పోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల

వివరాలు 2లో

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



**హైదరాబాద్,డిసెంబర్27(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది.

వివరాలు 2లో




## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...




# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

- దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు
- మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం
- సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకు న్నారు. ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమ సం స్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాం గ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తది తర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగం లో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీ కరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూర దృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ



సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది.నిజమైనరాజనీతిజ్ఞుడుమన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్







## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

PCW తెలుగు దినపత్రిక

శనివారం 28 డిసెంబర్ 2024

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

**హైదరాబాద్,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**- బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



**న్యూఢిల్లీ,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహోన్నత వ్యక్తిని కొల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతోటి పైకి తీసుకురావడానికి సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

- వారంపాటు రాజకీయ కార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.



# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷–లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# నాబార్డ్ రాష్ట్ర స్థాయి సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన నాబార్డ్ రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ఆర్థిక సంవత్సరం 2024 -25 సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు. C-KYC రిజిస్ట్రీ స్థితి, ఇతర సంబంధిత సమస్యలపై, మొబైల్ బ్యాంకింగ్, IMPS మరియు BHIM UPI ఆన్-బోర్డింగ్,PDCS & ఇతర నాన్-క్రెడిట్ సొసైటీలలో మైక్రో ATM యొక్క విస్తరణ,BASE ప్లాట్‌ఫారమ్‌కు ఆన్-బోర్డింగ్, ఇతర సంబంధిత సమస్యలపై, డి-యాక్టివేటెడ్ ఆధార్‌ను బ్యాంకులతో పంచుకోవడం గురుంచి,RCBలకు ఇప్పటికే మంజూరైన ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల స్థితిగతులపై, ప్రస్తుత FY 2024-25 కోసం FIF పథకం మార్గదర్శకాలు , కార్యాచరణ ప్రణాళికలపై, మొబైల్ ATM వాన్-నెట్ కనెక్టివిటీ సమస్యలపై వారు నాబార్డ్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ సీజిఎం ఉదయ్ భాస్కర్,టీజీ క్యాబ్ సీజిఎం జ్యోతి,నాబార్డ్, టీజీ క్యాబ్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, కార్మికులు టోకెన్ సమ్మె



**వెల్గటూర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీ.ఐ.టీ.యూ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల అభివృద్ధి కార్యాలయం ముందు 27,28 రెండు రోజుల టోకెన్ సమ్మె, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జే.ఏ.సీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మాకోరిక లను నెరవేర్చాలని టోకెన్ సమ్మె ప్రారంభించారు.ఈ టోకెన్ సమ్మెలోని డిమాండ్స్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలనీ, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలనీ జీ వో నెంబర్ 60 ప్రకారం కేటగిరిల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికీ వేతనాలు సవరించాలని, పేర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత అనుభవాలను గుర్తించి అందరికి పదోన్నతులు కలిపించాలని ఆన్ లైన్ లో పేర్లు నమోదు కానీ సిబ్బంది యొక్క పేర్లు నమోదు చేయయాలని, రెండవ పి.ఆర్.సి. పరిధిలోకి పరిగనించాలని పెండింగ్ వున్నా వేతనాలు తక్షణమే ఇవ్వాలి ఈ ఈ వేతనాలు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి సిబ్బంది బ్యాంకు ఖాతాలో ట్రెజరి ద్వారా జమ చేయాలనీ కోరుతూ టోకెన్ సమ్మెలో పాల్గొన్నాం ఈ సమ్మెలో మండల అధ్యక్షులు గాజుల రాజయ్య, గౌరవ అధ్యక్షులు మ్యాకల పోచయ్య, గంగయ్య, ఏ సత్తయ్య, ఎం లింగయ్య, భూమయ్య. లచ్చయ్య,అంజి, లీగయ్య,సతీష్, మలేష్, మరియు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# కాజీపేటలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులు

● మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మన్మోహన్ సింగ్ దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని, ఒక ఆర్థిక మేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకుష్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులు సిరిల్ లారెన్స్, జయకర్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు నీలక్క, సరోజన, బర్ల రాజ్, శ్రీకాంత్, భైరబోయిన రమేష్, భరత్, రెహమతుల్లా, కరుణాకర్, బొందియాల్, శివరాం, రవి, విజయ్, రాజేష్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి



**మొగులపల్లి, డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్) :** మండలంలో తాటి చెట్టు పై నుండి పడి కల్లు గీత కార్మికుడు మృతి చెందిన ఘటనకు సంబంధించి మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు. నాగపూరి వెంకటస్వామి గౌడ్ (55) రోజువారి కల్లుగీత వృత్తిలో భాగంగా. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి తాటి చెట్టు పై నుండి క్రింద పడడంతో. పక్కటెముకలు విరిగి చాతిలో బలమైన గాయాలై తాటి చెట్టువద్ద లేవ లేని స్థితిలో పడి ఉండగా గమనించిన తోటి గీతా కార్మికులు హుటాహుటిన ఆరెపల్లి లోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని మృతుడి భార్య నాగపూరి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొగుళ్ళపల్లి ఎస్సై బి అశోక్ తెలిపారు.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి భారత దేశానికి తీరని లోటు

● పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ తన నిజాయితీ, దృఢసంకల్పం, మరియు ఆర్థిక ప్రగతికి చేసిన విశేష కృషితో దేశానికి చిరస్మరణీయంగా నిలిచిపోయారు. ఆయన దేశానికి అందించిన సేవలను ఎప్పటికీ మరచిపోలేం అని గుర్తు చేశారు.పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి కూడా ఈ సందర్భంగా ప్రసంగిస్తూ డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు భారత ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మైలురాయిగా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో దేశం ఆర్థికంగా వృద్ధి సాధించింది. అతని మృతితో భారతదేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది అని వారు పేర్కొన్నారు.ఆర్థిక సంస్కరణల ప్రభావం 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు చైతన్యం తెచ్చాయన్నారు. సాధారణ జీవన విధానం ప్రధానిగా ఉన్నప్పటికీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ తన నిరాడంబర జీవన విధానంతో ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ప్రజాప్రయోజన కార్యక్రమాలు ఆయన నాయకత్వంలో పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, విద్య, మరియు సాంకేతికత రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. యశస్విని రెడ్డి , ఝాన్సీ రెడ్డి ఈ దుఃఖ సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన నడిచిన మార్గం, చూపించిన దిశ మనమందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆయన సేవలను గౌరవంగా గుర్తుంచుకోవాలి అని వారు తెలిపారు.ఈ సందర్భంలో నియోజకవర్గంలోని ప్రజలు కూడా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ని ఘనంగా స్మరించుకుంటున్నారు.

# వివిధ జిల్లాల దివ్యాంగుల అధ్యక్షులు ఎన్నిక

● ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకట రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగుల సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి అధ్యక్షతన ప్రెస్ మీట్ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సలహాదారు అడ్వకేట్ నమ్మేట వేణు,బండి స్వరూప పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ మహబూబ్ అలీ హాజరై వారి ఆధ్వర్యంలో జిల్లాల వారీగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మందాడి శ్రీనివాస్ రెడ్డి,జనగామ జిల్లా అధ్యక్షుడుగా సోమరాజులు గౌడ్,మహబూబాబాద్ జిల్లా మహిళ దివ్యాంగుల అధ్యక్షురాలుగా శివరాత్రి సుగుణమ్మ (పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షురాలు) మరియు దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేయగా పలు జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్,వికలాంగులకు బ్యాక్లాగ్,నకిలీ వికలాంగులను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు 6000 పింఛన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల వివిధ జిల్లాల అధ్యక్షులు మండల అధ్యక్షులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని, మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజ మహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్‌పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.




# బాధితురాలికి తక్షణ సహాయం అందించాలి

● ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసి బాధితురాలని ఆదుకోండి

● ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ గ్రామపంచాయతీలో గల అచ్యుతరావు గూడెంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన విషయం అందరికీ విధితమే. గృహంలో ఉన్న సామానులు, దుస్తులు, సరుకులు పూర్తిగా దగ్ధం కాగా నిరాశ్రయులైన సత్యవతికి వెంటనే అధికారులు ఆర్థిక సహాయం అందించాలి కోరుతున్నారు. నిరుపేద అయిన సత్య వతికి అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని అన్నారు.

# భారత మాజీ ప్రధానమంత్రి మృతి దేశానికి తీరనిలోటు

- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము



**మొగులపల్లి, డిసెంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):**భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింఘ్ మృతి భారత దేశానికి తీరనిలోటని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింఘ్ మృతితో దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోవడం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింఘ్1954నుండి1996వరకు ఆయన ప్రస్థానం పంజాబ్ వర్సిటీ నుండి ఆర్థిక శాస్త్రంలో పీజీ, కేం బ్రిడ్జి యూనివర్సిటీ నుండి ఆర్థిక శాస్త్రంలో మూడేళ్లు డిగ్రీ, కేంద్ర వాణిజ్య శాఖలోఆర్థిక సలహాదారులుగా ఆర్బీఐ గవర్నర్ గా,పద్మ విభూషణ్ సత్కారంతో పాటుఆర్థిక శాఖ మంత్రి గా సేవలు చేసిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ఉండి అత్యంత విలువైన సమాచార హక్కు చట్టాన్ని, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ లాంటివి ప్రజలకు అందించిన మహానుభావుడని దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింఘ్ కు మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# కెజిబివి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...

- కాళోజి గుడ్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్

**బయ్యారం, డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాళోజి గుడ్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తోడేటి వెంకన్న,మామిళ్ల భాస్కర్,సిహెచ్ సాయికుమార్ ల సహకారం తో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థినిలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని స్టడీ మెటీరియల్ సహాయంతో మంచి మార్కులు సాధించాలని,ఈ సందర్భంగా మొత్తంగా జిల్లాలో ఐదు పాఠశాలలకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేసిన గుడ్ ఫ్రెండ్స్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను డిఈఓ అభినందించారు.ప్రత్యేక అతిధి మైన శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అత్యుత్తమ మార్కులు తీసుకొచ్చి జిల్లాకు పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎమ్ఈఓ దేవేంద్రాచారి, ఏసీజీఈ మందుల శ్రీరాములు,ఎఫ్ ఏ ఓ మహంకాళి బుచ్చయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్,రిసోర్స్ పర్సన్ ఆగుర్తి సురేష్, ఉపాధ్యాయినిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం...

**• శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ**



**శంకరపట్నం, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ మన్మోహన్ సింగ్ గుర్తు చేసుకుంటూ కార్యకర్తలు నాయకులు మౌనం పాటించారు, గోపగోని బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ ఏకధాటిగా రెండు సార్లు ప్రధానమంత్రిగా చేసిన తమ సేవలు చిరస్మరణీయం.అలాగే,ఆయన నిర్వర్తించిన బాధ్యతలు అర్థికమత్రిగా,ఆర్థికవేత్తగా మరియు న్రేగ్స్ ప్రతిపాదించిన ప్రధానమంత్రి.ఇంకా దేశానికి చాలా గొప్ప గొప్ప అభివృద్ధి చేసిన నాయకుడిగా పేరు పొందారు అని గుర్తు చేసారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**- సమ్మె శిబిరానికి వచ్చిన ఎమ్మెల్యే కనకయ్యకు యూనియన్ నాయకుల వినతి**



**గార్ల, డిసెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న టోకెన్ సమ్మెను శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వారి సమస్యలను సియం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుక వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య కు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కనకయ్య కు అందించారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి గ్రామ పంచాయతీ కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిడమర్తి దాస్, రమేష్, దస్తాగిరి,నరేష్, ప్రభాకర్, సాయి,అశోక్, శ్రీను, వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## ఎం.పీ.ఓ జిల్లా అధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్ ఎన్నిక

**వెల్గటూర్, డిసెంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** వెల్గటూర్) జగిత్యాల ఎం.పి.ఓ అధ్యక్షుడిగా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న జక్కుల శ్రీనివాస్ ను అధ్యక్షునిగా శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష ఎన్నికలు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న అందరికీ సంఘం తరపున సమస్యల పరిష్కారానికి ముందు ఉంటానని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.



## దేశ ఆర్థిక ప్రగతికి మన్మోహన్ పునాదులు...

**• మన్మోహన్ మృతిపట్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి నివాళి**



**మానకొండూర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ ఆర్థిక ప్రగతికి పునాదులు వేసిన గొప్ప ఆర్థికవేత్త, సంస్కరణశీలి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ మృతికి సంతాపసూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ మన్మోహన్ సింగ్ మృతి దేశానికే దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప ఆర్థిక మేథావిని కొల్పోయిందన్నారు.1991లో నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ దివాళాకు దగ్గరగా ఉందని, అలాంటి అమానకర పరిస్థితుల నుంచి గర్వంగా తలెత్తుకునేలా దేశాన్ని ఆర్థికంగా శక్తివంతం చేసిన ఘనత మన్మోహన్ కే దక్కుతుందని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, పారిశ్రామిక క్రమబద్ధీకరణలతో సంపద సృష్టి జరగడంతో దేశ ఆర్థిక పరిస్థితులు ఉన్నఫళంగా మారిపోయాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తి మన్మోహన్ సింగ్ కు మాత్రమే ఉందని ఆర్థిక సంస్కరణల పితామహుడైన పీవీ నరసింహారావు బలంగా విశ్వసించారని, పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. ఆర్థికరంగంపైననే కాకుండా ప్రజా పాలనపై కూడా మన్మోహన్ సింగ్ తనదైన ముద్ర వేసుకున్నారని ఆయన చెప్పారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలోనే అనేక పథకాలను ప్రవేశపెట్టారని, అందులో ఆధార్ కార్డ్, వంద రోజుల పని కల్పనకు ఉద్దేశించిన జాతీయ ఉపాధి హామీ పథకం వంటి మహత్తర పథకాలున్నాయన్నారు. పదేళ్ల పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మన్మోహన్ సింగ్ తీర్చిదిద్దారన్నారు. డాక్టర్ సింగ్ భారత ప్రభుత్వంలో వాణిజ్య మంత్రిత్వశాఖ ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్గా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా, ప్రధానమంత్రి సలహాదారుగా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ గా ఎనలేని సేవలందించారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం, నాయకులు పాల్గొన్నారు.

## ఛలో కరీంనగర్ మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం...

**• తేదీ 28 12 2024 శనివారం ఉదయం 10:30 గంటలకు స్థలం కరీంనగర్ ప్రెస్ క్లబ్ • కరీంనగర్ జిల్లా మాదిగ కళా నాయకులకు మాదిగ దండోరా ఉద్యమ వందనాలు...**



**కరీంనగర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి సోమన్న నేతృత్వంలో జనవరి 3వ తారీకు నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం 10:30 గంటలకు కరీంనగర్ జిల్లా కళా నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాలు అన్ని గ్రామాల కవులు, రచయితలు గాయకులు, పురుషుల, మహిళా డప్పు కళా బృందాలు, మాదిగ ఉపకులాల వృత్తి కళాకారులు, కళా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఒల్లాల వాణి , తెలంగాణ మాదిగ రచయితల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ప్రముఖ డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల (ప్రభు), ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్, జిల్లా కార్యవర్గంతో పాటు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొననున్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**మానకొండూర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని రెండు వేర్వేరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ కు పొలవేణి గట్టుబాబు, మాడిషెట్టి అశోక్, అహల్య అనే ముగ్గురు క్షతగాత్రులను శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఆయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆస్పత్రి వైద్యులను కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ మరణించడంతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ శుభకార్యానికి వేములవాడకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రావుపల్లి వద్ద ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. మంగ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలపడమే కాకుండా క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.క్షతగాత్రులను పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గవ్వ రాజేందర్ రెడ్డి,అంతగిరి వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## మా టీచర్లు మాకు కావాలని కే.జీ.బీ.వి. విద్యార్థుల ఆందోళన



**వెల్గటూర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష ద్వారా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది తమ రెగ్యులరైజేషన్ కోరుతూ గత 18 రోజులుగా పాఠశాలకు రాకుండా ఆందోళన నిర్వహిస్తున్నారు. దీంతో విద్యాబోధన కుంటు పడకుండా ఉండేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని పలువురు మహిళా ఉపాధ్యాయులకు కే.జీ.బీ.వీ.లు విధులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఇన్చార్జి ప్రత్యేక అధికారిగా గొడిసెల పేట బీ.సీ కాలనీలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సుశీలను నియమించారు. ఆమె శుక్రవారం పాఠశాలకు వెళ్ళారు. ఆమె రాకతో ఒక్కసారిగా విద్యార్థులు నిరసనకు దిగారు. పాఠశాల ఆవరణలో బైఠాయించి మా టీచర్లు మాకు కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆమెను పాఠశాల లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమి లేక ఇన్చార్జి ప్రత్యేక అధికారిగా నియమితులైన సుశీల వెన్నుతిరిగి వెళ్లారు. ఈ విషయాన్ని ప్రత్యేక అధికారిని దీప మండల విద్యాధికారి ప్రభాకర్ కు సమాచారం అందించారు. ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో జిల్లా విద్యాధికారి రాము పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితిని సమీక్షించి వెళ్లారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ KNR గోల్డెన్ శాతవాహన సేవలను గుర్తుచేసిన రీజినల్ చైర్ పర్సన్...



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహను సందర్శించిన రీజినల్ చైర్ పర్సన్ గాలి పల్లి వెంకట వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అవసరం ఉన్న ప్రజలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని లయన్స్ క్లబ్ ముఖ్య ఆశయాలైన పర్యావరణ పరిరక్షణ ఆకలిని నివారించుట నేత్రదానం క్యాన్సర్ నివారణ తదితర కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఈ లైన్స్ క్లబ్ 220 దేశాల్లో తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహనఅనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని అభినందించారు ఈ సందర్భంగా గాలిపల్లి వేంకట్ ని రీజియన్9లైన్స్ క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ సన్మానించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ననువాల గిరిధర్ రావు సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరీ రాములు డైరెక్టర్ మాన్వాడ వనజ సభ్యులు గోన చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం

**• కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి**



**వెల్గటూర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి స్వర్గస్తులైన సందర్భంగా శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత మన్మోహన్ కే దక్కుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్, మాజీ ఎం.పీ.టీ.సీ రంగు తిరుపతి గౌడ్, మండల బీ.సీ సెల్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, వెల్గటూర్,ఎండపల్లి, యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ సోషల్ మీడియా ఇన్చార్జి గుమ్ముల వెంకటేసు మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్రావ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పోలోజు శ్రీనివాస్, సప్ప లింగయ్య, దూడ రవి, దుంపట సత్యం, జనర్ధన్, నల్ల తిరుపతి, కసా శ్రీనివాస్, నర్సయ్య, తిరుమల్, అజయ్, వేణు, సంతోష్, పవన్, మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని భారతావని కోసం పోరాడుతున్న వందేళ్ళ సిపిఐ

**• సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



**కురవి, డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** అసమానతలు లేని భారతావనికై,ప్రజల హక్కుల రక్షణ కోసం ఎనలేని త్యాగాలు చేసిన వందేళ్ళ ఘన చరిత్ర కలిగినది సిపిఐ మాత్రమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కొరవి మండల కేంద్ర సిపిఐ 99 వ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో సుధాకర్ రెడ్డి అరుణ పతాకాన్ని ఎగరవేసి పార్టీ శ్రేణులతో ప్రదర్శనగా అమరవీరుల స్థూపం,నుండి కార్మిక విగ్రహాల వరకు కొనసాగి, 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని వందేళ్ళ లో అడుగిడుతున్న సందర్బంగా కేక్ కట్ చేసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించి, లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి, కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టి, ఆయా ప్రాంతాలలో భూస్వాముల ఆగడాలను దోపిడీని అరికట్టి అణగారిన వర్గాలను చైతన్యాన్ని నింపి, పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు చేసిన సజీవమైన వందేళ్ళ ఘన చరిత్ర కలిగినది ఒక్క సిపిఐ మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య కురవి గ్రామ కార్యదర్శి తుర్క రమేష్ కన్నే వెంకన్న దూదికట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు,రవి, నర్సింగం గురవయ్య,బసవ కొమురయ్య, కే వీరన్న, నాగమణి మల్లమ్మ, బానోతు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళులు

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కిందన్నారు. 2005లో, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించింది, తీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (NREGA)ను రూపొందించింది. తర్వాత MGNREGAగా మార్చబడిందని, ఇది గ్రామీణ కుటుంబాలకు 100 రోజుల వేతన ఉపాధి హామీనిచ్చింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఏం.ఎల్.సి. పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొ రేటర్ ఏ. నాగరాజు. బుద్ధా జగన్, నాయకులు కూర వెంకట్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, చక్రాల రఘు, డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్,, కట్టా రఘుపాల్ రెడ్డి మొహమ్మద్ జాఫర్, గుంటి స్వప్న, మొహమ్మద్ అజ్గర్, పా లడుగుల ఆంజనేయులు, టి. మనోహర్, బి. శ్రీధర్ యాదవ్, క్రాంతి భరత్, షేక్ అహ్మద్, దండ్రే రమేష్, ఏదులాపురం లక్ష్మన్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని, త్వరగా అమలు చేసి కళాకారులకు భరోసా కల్పించాలని కవి గాయకులు నేర్నాల కిషోర్ అన్నారు. శుక్రవారం హనుమకొండలో మీడియా సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ సాక్షిగా మంత్రులు కళాకారులను సంస్కృతిక సారదిలోకి తీసుకుంటామని అన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 12వ తేదీన హనుమకొండలోని నేరెళ్ళ వేణుమాధవ్ కళ ప్రాంగణంలో 12 గంటల పాటల పల్లకి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం సుధాకర్, చక్రాల రఘు, మట్టెడు కవిత, పల్నాటి రాజు, బుల్లెట్ వెంకన్న కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలి...

● రాంరెడ్డి గోపాలరెడ్డికి ఆదర్శ రైతులు విన్నపం

**బయ్యారం, డిసెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** రాష్ట్రంలో ఆదర్శ రైతుల వ్యవస్థ ను పునద్దరణ చేయాలని కోరుతూ రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షుడు కసనబోయిన లింగయ్య యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంద్రాతి బాస్కర్ రెడ్డి, ఆద్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డిని కలిసి ఆదర్శ రైతుల వ్యవస్థ పై చర్చించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ రైతులు.. రైతులకు చేరువగా 8సం.. సేవలందించామని , అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయిలో సేవలందించినట్టు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ,పంటకు బోనస్ రూ. 500 చెల్లిస్తున్నా, ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుకు అందించే వ్యవస్థను రైతన్నకు చేర వేయడానికి గ్రామ స్థాయిలో సరైన వ్యవస్థ లేదని వారి దృష్టికి సంఘం తీసుకువెళ్లిందనీ,స్వామి నాధన్ కమీషన్ సిఫార్సులను రైతుల అభివృద్ధికి ఉపయోగ పరిచేందుకు తిరిగి ఆదర్శ రైతుల వ్యవస్థను రాష్ట్రంలో పునరుద్ధరించి రైతులకు సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేదరమెట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సైదులు, సత్యనారాయణ , మహబూబాబాద్ (ఎల్లందు) డివిజన్ కార్యదర్శి నాయిని ఇంద్రారెడ్డి,తదితరులు ఉన్నారు.



# దేశ ఆర్థిక రంగా అరద్యుడు మన్మోహన్ సింగ్ హస్తమయం

● దయర్ గూడాలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో అయనకు ఘన నివాళులు

● దళితరత్న మద్దెల గిరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 27,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం, దయర్ గూడ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం మద్దెల గిరి మాట్లాడుతు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ అందరి మన్ననలను పొందారని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘము సభ్యులు సింగూరు పాండు, బేగారి నర్సింహా, పసులది రాములు,రాజేష్ పాశ్వాన్ లు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ ని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని, ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ, కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని, సోనియా గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు. ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ జన్మదిన వేడుకలు

● సద్దాం హుస్సేన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ జన్మదినం సందర్భంగా స్టే?ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు, హన్మకొండ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అజీజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, వేలేరు మండల ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కూరపాటి రమేష్ ను కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకొవడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ తినిపించి, శాలువాతో సద్దాంహుస్సేన్ ని సత్కరించి శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి,కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందేల విజయ్, మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,కూరపాటి శ్రీకాంత్, అయోధ్యపురం శ్రీనువాస్, భాస్కర్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం ఐనవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన చింతలపూరి హరికృష్ణ తండ్రి చింతలపూరి సూరారెడ్డి ఇటీవల సోమవారం రోజున పరమపదించారు. ఈ విషయం తెలుసుకొని, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చైర్మన్ వెంట పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందచేత



**బీర్కూర్, డిసెంబర్27(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన యామ హరి అనే యువకుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న స్నేహితులు వాళ్ళ కుటుంబానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. అనంతరం తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడు తమతో కలుసుకొని ఉండేవాడని అతని మరణం జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు స్నేహితులు. శివాజీ, కృష్ణ, రాజు, ప్రశాంత్, తరుణ్, తదితరులు ఉన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నిక



**బయ్యారం,డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల నాయి బ్రాహ్మణ సంగం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షుడుగా దాసరి యాకయ్య, ఉపాధ్యక్షుడు మద్దికుంట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట్ల శ్రీను, కోశాధికారి దాసరి సతీష్ ,ప్రచార కార్యదర్శి ఏలూరు నరేష్, డైరెక్టర్గా దాసరి సతీష్ , మండల కమిటీ సభ్యులుగా మద్దికుంట్ల కృష్ణ , మద్దికుంట ప్రసాద్,దేశాయి రాము,నిమ్మల శ్రీను, తుపాకుల వినయ్,రాస మల్ల వినయ్, దాసరి వీరభద్రం,దాసరి వీరన్న, దాసరి సైదులు, ఆలేటి గణేష్, ఆదిమూల ఇంద్రయ్య, సభ్యులు సమక్షంలో కొత్త కమిటీ ఎన్నుకున్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలు ప్రారంభం..

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో భాగంగా కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జూడో రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించే ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పోటీలను ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి జనార్దన్ రెడ్డి, జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు.



# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**● తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**



**హుజురాబాద్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షన్లు కార్మికులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయడానికి ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి లకు విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా శుక్రవారం రోజు మమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డిఏలు పిఆర్సి సలండర్ మెడికల్ బిల్ జిపిఎఫ్ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులు సబ్ ట్రెజరీలలో మంజూరు అవుతున్నట్టు టోకెన్ ఇవ్వటం జరుగుతుంది బ్యాంకులో వెళ్లి తమ యొక్క ఖాతాలో చూడగా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ద్వారా మంజూరు అవటం లేదు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో రకాల ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఈరోజు ఆరోజు వస్తాయా ఇప్పుడు మా ఖాతాలో బ్యాంకులో మా డబ్బులు జమ అవుతాయని ఎదురు చూడటం తప్ప ఏమి చేయలేని పరిస్థితుల్లో పదవి విరమణ పొందిన ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు చీఫ్ సెక్రటరీ శాంత కుమారి చొరవ తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను అన్నిటిని వెంటనే మంజూరు చేసి ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులకు పెన్షనర్లు కార్మికులకు ఆదుకోవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ఆదేశాలను అనుసరిస్తూ అన్ని రకాల పనులు ప్రభుత్వ ఉద్యోగులు చేస్తూనే ఉన్నారు ప్రభుత్వ ఖజానాకు రావలసిన బకాయిలను కూడా ప్రభుత్వ ఉద్యోగులు జమ చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు అలాంటి ప్రభుత్వ ఉద్యోగులు వారికి సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను ఇంకా ఎప్పుడు మంజూరు అవుతాయని ఎదురుచూస్తున్నారు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పటి చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని రకాల గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు పిఆర్సి జిపిఎఫ్ సలండర్ లీవ్ మెడికల్ బిల్లు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు అన్ని మా ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడినట్లైతే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను మంజూరు చేస్తానని గతంలో ఇచ్చిన హామీని మన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షనర్లు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం

**● హనుమకొండలో సిపిఐ శత వసంతాల భారీ ప్రదర్శన ● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ శతవసంతాల సందర్భంగాస్థానిక వెయ్యి స్థంబాల దేవాలయం నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ పెట్రోల్ పంపు వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని సిపిఐ జిందాబాద్..మార్క్సిజం,లెనినిజం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అనంతరం జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర కలిగిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. అలాంటి సిపిఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన అవసరం ఉందని, అందుకు కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. అందులో అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. ఓట్లు, సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది, పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నాయకులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, యేష బోయిన శ్రీనివాస్ , మాలోతు శంకర్, బత్తిని సదానందం, కామెర వెంకటరమణ, గడ్డం రాజనర్సు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, గుంటి రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యానికి ప్రభుత్వ రేటు రూ.3300 ప్రకటించాలి

**● బోనస్‌ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి**

**● ఏఐకేఎంఎస్ అధ్యక్ష కార్యదర్శులు పొమ్మన్న, ఎస్కే బాబన్న డిమాండ్**

**బయ్యారం, డిసెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండలం కొత్తపేట గ్రామం సిసి లో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పొమ్మన్న, ఎస్కే బాబన్న లు ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట పెట్టిన వెంటనే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అదేవిధంగా బోనస్ కూడా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అకాల వర్షం వలన నష్టపోయిన ధాన్యానికి ధర తగ్గించ వద్దని డిమాండ్ చేశారు. రైతుల దగ్గర కాంట పెట్టినప్పుడు రైతులపై ఎటువంటి భారం మోపవద్దని తెలిపారు. అదేవిధంగా రైతులకు తక్షణమే రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని రైతుల ఖాతాలో రైతుబంధు(భరోసా) వెంటనే జమ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బాలయ్య, చిట్టిబాబు, గణేష్, రమణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి “ఎమ్మెల్యే కోరం”సంతాపం..



**బయ్యారం, గార్ల డిసెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధాని అర్థశాస్త్రవేత్త, ఆర్థికవేత్త, ఆర్థిక పురోగతిలో దేశాన్ని ముందుండి నడిపిన సంస్కర్త, తెలంగాణ రాష్ట్ర నిర్మాత అకాల మరణంతో దేశ, రాష్ట్ర ప్రజలకు మన్మోహన్ సింగ్ మరణం భరించలేనిదని అన్నారు. గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్లోలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికిఇల్లందు కోరం కనకయ్య , గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్ ... పూలమాలలు వేసి వ్యక్త పరిచారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో ఒడి దోడుకలు ఎదుర్కొంటు దేశ ప్రధానిగా ఎన్నో సేవలందించారని,ఆర్బిఐ గవర్నర్గా, రాజ్యసభ సభ్యునిగా, దేశ ఆర్థిక మంత్రిగా పి.వి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారని, దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉందంటే దీని వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతగానో ఉందని, దేశ ప్రజలు గర్వంగా చెప్పుకో దగ్గ స్థాయికి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రయాణం కొనసాగిందని, వారు ఈ రోజు లేకపోవడం దేశానికి తీరని లోటని వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, మాజీ జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీ, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, పాల్తియా కిషన్, చాంద్ మాల్ , హతిరం ,కుమార్ గౌడ్ , మహిళా నాయకురాలు కళావతి,చిలకబాబు, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు షైక్ యాకూబ్ పాషా, భూక్యా బాబులాల్, అందనాల రాజీవ్, లెనిన్ , సురేష్, గుగులోత్ శ్రీను, రాంసింగ్, రామ్ కుమార్, వెంకటేష్,నయీమ్, నాగార్జున, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, వెంకటేశ్వర్లు, వీరస్వామి, పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక వెన్నుముకగా నిలిచిన వ్యక్తి మాజీ ప్రధాని

**● 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ సుస్థిర పాలన అందించిన మహనీయుడు డా,మన్మోహన్ సింగ్**

**● తక్కళ్ళపెల్లి రవీందర్ రావు డీసీసీ అధికార ప్రతినిధి**



**నర్సంపేట, డిసెంబర్ 27, (పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి మరి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని గుర్తు చేసుకొని నివాళ్లు అర్పించారు తక్కళ్ళపెల్లి రవీందర్ రావువరంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.దేశ ప్రధానిగా డా.మన్మోహన్ సింగ్ భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు తెచ్చారు అని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22 లో బాధ్యతలు స్వీకరించారు.భారత ఆర్థిక వ్యవస్థ నిలకడ గా ఉంది అంటే 1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు తను తీసుకున్న ఆర్థిక సంస్కరణల వల్లనే .తను ఆర్బీఐ గవర్నర్ గా పనిచేసిన అనుభవం, మృదు స్వభావి , పాలనలో దీక్షిత తనను ఉత్తమ ఆర్థికవేత్తగా, ఆర్థిక మంత్రిగా నిలబెట్టాయి.ఇంత అనుభవం కలిగిన ప్రధానమంత్రి ప్రపంచంలోనే లేదంటో అతిశయోక్తిగాదు.పదేళ్ల పాటు దేశాన్ని సుభిక్షంగా పాలించిన ఏకైక ప్రధాని డా.మన్మోహన్ సింగ్ అని తనకు మాజీ ప్రధానికి జోహార్లు అర్పించారు.

# మాజీ ప్రధాని ఫోటోకి పూలమాలవేసి సమ్మెను ప్రారంభించిన జిపి కార్మికులు





**ఖానాపూరం, డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు 27 28న టోకెన్ సమ్మెలులో భాగంగా ఖానాపూర్ మండల వరంగల్ జిల్లా మన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల మన్మోహన్ సింగ్ కి ఫోటోకి పూలమాలవేసి టోకెన్ సమ్మె ను ప్రారంభించి జరిగింది. ఇందులో భాగంగా మండల అధ్యక్షుడు ఎస్.కె ఉస్మాన్ ఫషా మాట్లాడడం జరిగినది మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడం 51 జీవన్ రద్దు చేయాలని మా డిమాండ్ 26000 కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్ వేతనాలు అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులు ఉపాధ్యక్షుడు బోడ వీరన్న ప్రధాన కార్యదర్శి జి బిక్షపతి కార్యదర్శి విజయ్ కుమార్ మండల మహిళా అధ్యక్షుల కోదూరి వెంకటమ్మ శాంతమ్మ యాకోబి మాణిక్యం కుమారస్వామి బిక్షపతి రవీందర్ రాములు పాపయ్య నరసయ్య పార్వతమ్మ ప్రసన్న రంగాపురం మరియమ్మ శైలజ కవిత కనకయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల దూరంగా ఉండాలి

**- ఎస్ఐ సిఏచ్ రఘుపతి**

**ఖానాపూరం, డిసెంబర్ 27,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం వారిచే ఖానపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్మరావుపేట్ గ్రామంలో యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన బాల్యవివాహాలు జరిగినా కన్న తల్లిదండ్రులపై దాడులు చేసిన వెంటనే ఈ నెంబర్ కి ఫోన్ చేసి 871258 4473 పోలీసులకు సమాచారమందించాలని ఖానాపూరం ఎస్ఐ రఘుపతి సూచించారు. పోలీస్ జాగృతి కళా బృందం వారిచే గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ రాజేష్, మరియు వారి సింబ్బంది పాల్గొన్నారు.



# వంద రోజుల పనిని గ్రామాలకు అందించిన మహా నాయకుడు మన్మోహన్ సింగ్

● మన్మోహన్ సింగ్ ఆయన ఆర్థిక విధానాలు దేశంలోని పేదరికం తగ్గించాయి ● కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకున్ని కోల్పోయింది ● పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ఒక మంచి మాజీ ప్రధాని కోల్పోవడం మరియు కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని దేశ ప్రధానిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలాగా దేశ ప్రజలందరికీ సమాన న్యాయం చేసిన ప్రధాని మన్మోహన్ సింగ్ ఆయన మరణం దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. సాధారణ కుటుంబంలో పుట్టి ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదగారు దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు విశేష కృషి చేశారు. దూరదృష్టి కలిగిన రాజనీతియజ్ఞుడు రాజా నీతి అజ్ఞుడ నీ దేశం కోల్పోయింది ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయి. మార్గదర్శకుడిని కోల్పోయాము. అపార జ్ఞానం సమగ్రతతో ఆయన దేశాన్ని నడిపించారు. ఆర్థిక సంస్కరణలు జిడిపి వృద్ధిలో ఉరకలు వేయించారు. దివాలా స్థాయి నుంచి దేశాన్ని గట్టెక్కించిన ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అగ్ని పరీక్షలో పివి వెంట ఉండి భారతును గట్టెక్కించిన ఆర్థిక బంధం వారిది దేశ గతిని స్థితిని మార్చిన 1991 బడ్జెట్ నెల రోజుల్లోనే తయారుచేసిన మహాన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన సంస్కరణల రూపశిలి మన్మోహన్ సింగ్ ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని కొయ్యడ శ్రీనివాస్ కొనియా డారు. సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాలగోనాథ్ మెరుగు శ్రీశైలం బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్ పరకాల ఉమ్మడి మండల మీడియా ఇంచార్జ్ ధర్నా వేణుగోపాల్ లక్కం వసంత ఎండి షఫీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ పసుల భద్రయ్య గోవింద సురేష్ సుధమల్ల కిషోర్ గూడెల్లి రంజిత్ దుప్పటి రాజేష్ సుధామల్ల రమేష్ ములుగురి శ్రీనివాస్ బొచ్చు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం..

● మన్మోహన్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధామంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతిశీల భారత్‌కు పునాది వేసిన మైలురాయి లాంటి ఎల్‌పీజీ లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారు. పీవీ, మన్మోహన్ ద్వయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది. స్థిరత్వాన్ని పునరుద్ధరించారు. వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయి. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజీఎన్ఆర్ఈజీఏ, సమాచార హక్కు చట్టం ఆర్‌టీఐ, విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకిందన్నారు. ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయి. మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం గారు,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు గారు మరియు కౌన్సిలర్లు బాలే లత శంకర్,శ్రీలత రామ్మోహన్ రావు ,దాసరి లావణ్య ప్రవీణ్,కూతురు పద్మ శేఖర్,బద్దం లత జగన్,పద్మావతి పవన్, క్యాదాసు నవీన్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,రామకృష్ణ రెడ్డి,రంగు మహేష్, చిట్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణల దిక్సూచి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలోఇందిరా భవన్లో మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళి. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి. నివాళులు. భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారు.అవినీతి పాలన అంతం చేసేందుకు, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసి, సామాన్యుల చేతికి సమాచార హక్కును చేరువ చేసి, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి.మన్మోహన్ సింగ్ పాలన కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారు. నిరుపేదల ఆకలి తీర్చి, ఆహార భద్రత కల్పించేందుకు ఆహార భద్రత చట్టం అమలు చేశారు. మన్మోహన్ సింగ్ మృతి తో దేశం గొప్ప ఆర్థిక వెత్తను కోల్పోయింది.



# రేవంతన్న అజం జాయ్ భూములను రక్షించండి

● తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి

**హైదరాబాద్:డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే జ్యుడీషియల్ విచారణ జరిపి తెలంగాణకు తల మాణికమైన వరంగల్ అజం జాయ్ భూములను పరిరక్షించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి కోరారు. అజం జాయ్ మిల్లును కార్మికులు ఉద్యోగులను కాపాడుతూ ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయం నుండి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాధనకై తెగించి కొట్లాడిన అజం జాయ్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని, మిల్లు మూసివేత తో రోడ్డు పాలైన కార్మికులకు మిల్లులో కొంత స్థలాన్ని పునరావాసం కోసం కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆజాం జాయ్ భూములపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి న్యాయపరంగా కార్మికులకు చెందవలసిన నివాస స్థలాలను ఇప్పించి మిగతా స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.నిజాం కాలంలో కట్టబడిన అజాం జాయ్ వస్త్ర పరిశ్రమ వరంగల్ కేంద్రంగా ఇతర దేశాలకు వస్త్రాలను ఎగుమతి చేసిన చరిత్ర ఉందన్నారు. అప్పటి ప్రభుత్వం కంపెనీ అవసరాల కోసం వివిధ మార్గాల ద్వారా 226 ఎకరాలు సేకరించిందని, తదనంతరం ఆ భూమి అన్యాక్రాంతం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి మిల్లు భూములను దురాక్రమణదారుల నుండి రక్షణ కల్పించి వరంగల్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.



## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా పెద్దపల్లి జిల్లా వాసి శ్రీపతి సాయి తేజ



**పెద్దపల్లి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట లో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43 రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా రంగాపూర్ కు చెందిన శ్రీపతి సాయి తేజ ను రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి 2025 సంవత్సరానికి గాను ఇట్టి మహాసభలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. గాయత్రి డిగ్రీ , పీజీ కాలేజీకి చెందిన విద్యార్థి నాయకుడు శ్రీపతి సాయి తేజ కి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులు కావడం పట్ల పెద్దపల్లి జిల్లా ఏబీవీపీ శ్రేణులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. మీరు గతంలో పెద్దపల్లి నగర ఉపాధ్యక్షుడిగా, జోన ఇంచార్జిగా, మండల కన్వీనర్ గా, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించాడు సాయి తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై , విద్యారంగ సమస్యల సోషల్ మీడియా వేదికపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా అని వారన్నారు బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**జగిత్యాల, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఎంఎస్ 70 ఏళ్లు పూర్తైన సందర్భంగా హమాలి కార్మికులచే కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు సుధీర్ కుమార్ మాట్లాడుతూ. హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హమాలి కార్మికులకు గుర్తింపుఉండేదని, తెలంగాణ వచ్చినప్పటినుంచి కార్మికులకుకనీస వేతనాలు కరువయ్యాయని విమర్శించారు.

## జగిత్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళి

**జగిత్యాల, డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా దేశం గొప్ప ఆర్థిక వేత్త ను కోల్పోయిందని రెండు నిమిషాల మౌనం పాటించిన న్యాయవాదులు ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ సింగి అందించిన సేవలను తెలిపారు. మన్మోహన్ సింగ్ గారి హయాంలోనే ఆర్టిఐ యాక్ట్ 2005, డివిసి యాక్ట్ 2005,నిరుపేదలకు జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి ఏన్నో పథకలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు దామోదర్ రావు, మహేందర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మాన్మోహన్ సింగ్‌కు వాకర్స్ నివాళి

**సుల్తానాబాద్,డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అసోసియేషన్ సభ్యుడు ఐల రమేష్ మాట్లాడుతూ దేశం ఆర్థిక సంక్షోభం లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాత్యులుగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేథా సంపత్తితో దేశ ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు .ఆయన మరణం దేశానికి తీరని లోటని సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరశురామ్, అమిరి శెట్టి రాజలింగం, కొమురవెల్లి భాస్కర్, కొమరవెల్లి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, వల్లాల రాజు, కొలిపాక రవీందర్, చొప్పరి సుమన్, కామని శ్రీకాంత్, ఉల్లెంగుల శ్రీనివాస్ ,ముస్తఫా, సిద్ధ తిరుపతి, కందునూరి కుమార్, మల్లేశం, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

